క్లుప్తంగా

సమస్యాత్మక గ్రామాల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న హిమాన్షు శంకర్

అవుకు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవుకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను బుధవారం ఐపీఎస్ అధికారి హిమాన్షు శంకర్ పరిశీలించారు. మండల కేంద్రం అవుకుతో పాటు, రామాపురం, చెర్లోపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఆయా గ్రామాల పరిస్థితులను సీఐ రాకేష్, ఎస్ఐ కిరణ్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మద్యం, అక్రమ రవాణా జరగకుండా చూడాలని, అలాంటి వారి సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రాముడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ ఉపాధి పనులు



కూలీలతో మాట్లాడుతున్న సరేంద్రకుమార్

కోవెలకుంట్ల: ఉపాధి హమీ పథకం కింద అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఆ పథకం ఉమ్మడి జిల్లాల అంబుడ్స్‌మెన్ సురేంద్రకుమార్ సూచించారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణ శివారులో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. పనుల వద్ద నీడ, తాగునీరు తదితర వసతులు కల్పిస్తున్నారా లేదా అని ఆయన కూలీలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వేతనాలు అందుతున్నాయా, సగటు వేతనం వస్తోంది తదిర విషయాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీవిద్య, టెక్నికల్ అసిస్టెంట్లు జయభారత్‌రెడ్డి, ఫకృద్దీన్, రాధాదేవి, కొండారెడ్డి, ప్రసాదరెడ్డి, ఈసీ మగ్బుల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కొలిమిగుండ్ల: పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలోని చింతలాయిపల్లె రోడ్డులో నివాసం ఉంటున్న దైర్నుడికి బుధవారం పారిశ్రామికవేత్త యాతం వెంకటనారాయణరెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక ఇబ్బందు పడుతున్న దైర్నుడికి తనవంతుగా రూ. 10 వేలు అందజేశారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్ల గ్రామ సమీపాన ఓ వ్యక్తి నుంచి 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. కాశిపురం గ్రామానికి చెందిన నవీన్ మద్యం బాటిళ్లను తీసుకెళ్లన్నాడన్న సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె రూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన పెద్దమ్మ ఆలయాభివృద్ధికి ఇదే గ్రామానికి చెందిన బ్రహ్మానంద రెడ్డి, జంపనిలక్ష్మీదేవి కూతురు సింధూరి, కుమారుడు రవీంద్రారెడ్డి రూ. 80వేలు విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న బాబానీ

డోన్ టౌన్ : దూదేకుల సంఘీయులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ బాబానీ పిలుపునిచ్చారు. స్థానిక షాదీఖానాలో బుధవారం డోన్ నాయకుడు క్వాలిటీ రహిమాన్ అధ్యక్షతన జరిగిన దూదేకుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉన్న దూదేకులకు చట్ట సభలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు క్వాలిటీ అబ్దుల్లా, జాకీర్ హుస్సేన్, అక్బర్‌బాషా, కాశీం, ఇబ్రహీం, షేక్షా, సిద్ధిక్, టైలర్ రహిమాన్ పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో తాగునీటి సరఫరా



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు

డోన్ రూరల్ : మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. బోరు ఇంకి పోవడంతో సమస్యను సర్పంచ్ పద్మావతి, ఎంపీటీసీ మహేశ్వరమ్మ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఏఈ ట్యాంకర్‌తో నీటి సరఫరా చేపట్టడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బాబు సూపర్ సిక్స్.. ఓ బూటకం!

- ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు
- బాబు మాయమాటలు నమ్మొద్దు
- సీఎం జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించండి
- రోడ్‌షోలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని, చిత్రంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె : చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో ఓ బూటకమని, ప్రజలను మభ్యపెట్టేందుకు మరోమారు కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి విమర్శించారు. మండలంలోని పసుపల, పసుపలతండా, పెద్దరాజుపాళెం, చిన్నరాజుపాళెం, చిన్నరాజుపాళెంతండా, పాతపాడు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ రోడ్డుషో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి వారు ప్రసంగించారు. సూపర్ సిక్స్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు 2014లో ప్రజలకు ఇచ్చిన 600 హామీలు ఎందుకు అమలు చేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లలో చెప్పుకోదగ్గ ఒక్క మంచిపని చేశావా బాబు అని వారు నిలదీశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివి కూడా అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజలను మభ్యపెట్టే హామీలను సీఎం జగన్ ఎప్పుడు ఇవ్వరని, మాట ఇచ్చారంటే తప్పక నెరవేరుస్తారన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. పసుపల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 30.52 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతలో జమకాగా, రూ.5 కోట్లతో గిడ్డంగి నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, రహదారులు తదితర అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ప్యాపిలి మండలం కొచ్చేరువుకు నీరు చేరగానే అక్కడి నుంచి దద్దణాలకు నీటిని విడుదల చేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరుగు సార్వత్రికల ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచాబ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ చైర్మన్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి సోదరుడు పోచా శివారెడ్డి, ఎంపీపీ మానసవీణ, సర్పంచ్ మెహన్‌బాబు, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు రాజశ్వరప్ప, నాగలింగప్ప, పుల్లయ్యస్వామి, రామస్వామి, వై జయరాముడు, ఎం పెద్దిరెడ్డి, మద్దిలేటినాయక్, సోమ్లానాయక్, ఈశ్వర్‌నాయక్, మనోహర్‌నాయక్, రామోజీనాయక్, ఈడిగ రామయ్యగౌడ్, గడ్డం వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ రామేశ్వరరెడ్డి, బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌బీసీకి నీటి విడుదల

బనగానపల్లె : గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ఎస్సార్‌బీసీ ప్రధాన కాల్వకు నీటివిడుదలతో తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. వేసవితాపం ఎక్కువగా ఉన్నందున మంచినీటి పథకల ద్వారా తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి నీటిని విడుదల చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి విడుదలతో భూగర్భ జలాలు పెరిగి సాగు తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు.

అబద్ధాల బాబు హామీలు నమ్మొద్దు!

బనగానపల్లె రూరల్ : అబద్ధాల చంద్రబాబు హామీలను నమ్మొద్దని, మరోమారు ప్రజలను మోసం చేసేందుకు మాయ మేనిఫెస్టోతో కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీ, దొరకోట కాలనీల్లో యువ నేతలు కాటసాని ఓబులరెడ్డి, కాటసాని గణేష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల కంటే ముందు పాదయాత్ర ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేయమేకాకుండా ఇవ్వనివి కూడా అమలు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోను కూటమిలోని బీజేపీ నాయకులు సైతం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని కోరారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్‌హుస్సేన్, షేక్‌ముస్లిం కార్పోరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తార్‌జాహెద్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, స్థానిక బూత్ కన్వీనర్ అలివుశేన్, నారాయణరెడ్డి, గాజులవలి, ఎంపీటీసీ సభ్యులు మద్దిలేటిరెడ్డి, కాపులపల్లి బాలతిమ్మారెడ్డి, బాలరాజు, నరసింహారెడ్డి, జీఎం టాకీస్ హరిఫ్, మహేశ్వర రెడ్డి, బాషా, సద్దం, దేవుడు, చాకలి సుబ్బరాయుడు, సురేష్, అంబటి రవికుమార్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నీలిశ్రీనివాసులు, జీటి వెంకట్రామిరెడ్డి, బుచ్చిరెడ్డి, విజయ్‌గౌడ్, రఘునాథ్‌రెడ్డి, దస్తగిరి, శ్రీనివాసులు, జగదీశ్వరరెడ్డి, రామలింగారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





బనగానపల్లె పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సుబ్బారెడ్డీ... ఏంటిదీ?

- విందు ఏర్పాటు చేసుకుంటే రహదారులే మూసేస్తావా?
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కోర్టు వైపు నుంచి రాకుండా అడ్డుపెట్టిన టిప్పర్, కారు

డోన్ : టీడీపీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనేందుకు ఏకంగా రహదారులనే మూసివేసిన సంఘటనలు ప్రత్యక్ష సాక్ష్యాలు. గత సోమవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డోన్ ఎన్నికల పర్యటన సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి తన నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. తారకరామనగర్ ప్రధాన రహదారికి వాహనాలు అడ్డుపెట్టి రాకపోకలకు అడ్డుకట్ట వేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మళ్లీ బుధవారం ఇదే పరిస్థితి కొనసాగించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు పార్టీ పరిశీలకునిగా ధర్మవరం సుబ్బారెడ్డిని అధిష్టానం నియమించడంతో తన ఇంటి వద్ద విందు ఏర్పాటు చేశారు. రెండవసారి కూడా వాహనాలు అడ్డుపెట్టి దిగ్బంధించారు. డోన్ కోర్టు రహదారి నుండి తారకరామనగర్, కేఈ కృష్ణమూర్తి నగర్, కంబాలపాడు క్రాస్ రోడ్డు ప్రధాన రహదారులకు వెళ్లే ఈ రహదారికి వాహనాలు అడ్డుపెట్టి విందు సంబరాలు చేసుకున్నారు. దీంతో ప్రజలు అసహనానికి గురయ్యారు. సుబ్బారెడ్డీ.... ఏంటిదీ అంటూ కొందరు బహిరంగంగానే విమర్శలు గుప్పించారు.



కంబాలపాడు సర్కిల్ వైపు నుంచి వాహనాలు అడ్డుగా పెట్టిన దృశ్యం

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో పార్టీలో చేరిన కుటుంబాలు,



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో కాటసాని ఓబులరెడ్డి

కోవెలకుంట్ల: మండలంలోని జోళదరాశి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన గుద్దేటి చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, గుళ్లకుంట ఓబులేసు, మాదిగ వెంకటేశ్వర్లు, బుజ్జి, సుధాకర్, కలాం, తిమ్మయ్య, సుబహాన్, వెంకటరమణ, పుల్లయ్య, బాషతో పాటు మరో ఎనిమిది కుటుంబాలు గ్రామ సర్పంచ్ ఈర్నపాటి నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈర్నపాటి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి.

అవుకు: ఇటీవల టీడీపీలో చేరిన మండల పరిధిలోని కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు బుధవారం మళ్లీ వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఉప్పలపాడులోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. బోయ దస్తగిరి, విష్ణువర్ధన్, చిన్న పెద్దిరాజు, బాల పెద్దిరాజు, రామాంజినేయులుకు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన కొండమనాయునిపల్లె వాసులతో చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన వాల్మీక కుటుంబాలు బుధవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వెంకటనారాయణ, నాగలక్షుమ్మ, అర్జున్, శిరీష, సుజాత, రాము, నాగలక్ష్మి,పెద్ద వెంకటరాముడు, కంబక్క తదితరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మూల ఈశ్వరరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు విస్తృతంగా ప్రచారం



కనకాద్రిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఉదయ్‌భాస్కర్‌రెడ్డి,కాటసాని ప్రసాదరెడ్డి



చెన్నంపల్లెలో ప్రచారంలో పాల్గొన్న అంబటి గుర్విరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం కనకాద్రిపల్లెలో వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, చింతలాయిపల్లె పంచాయతీ పరిధిలోని ఎస్.చెన్నంపల్లె, మదనంతపురం, రాఘవరాజుపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు సూరపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,డాక్టర్ దస్తగిరి, కపిరాజు, అంబటి వెంకట్రామిరెడ్డి, పెద్ద అంకిరెడ్డి, సులోచన, ప్రభావతి, సుబ్బమ్మ, సుబ్బయ్య, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, నీలం సంజీవకుమార్‌రెడ్డి, జయరామకృష్ణ, నారాయణరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

అవుకు: మండల కేంద్రం అవుకు ముస్లిం వీధి, కుమ్మరిదిడ్డి, రాజా వీధి, మండపం వీధి, చాకలి వీధుల్లో బుధవారం ఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సతీమణి దుగ్గిరెడ్డి అనితా రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి, అవుకు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, నాయకులు వాయునంద గౌడ్, వలి, మామిళ్ల సుబ్బన్న, బాలుడు తదితరలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేద్దాం

అవుకు: వైఎస్సార్‌సీపీ గెలుపునకు కలసికట్టుగా కృషి చేద్దామని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొండమనాయునిపల్లెలో నాయకులతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



ముస్లిం వీధిలో ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ



ఇంటింటి ప్రచారం చేస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బనగానపల్లె రూరల్ : మండలంలోని రామక్రిష్టాపురం గ్రామంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ మద్దిలేటి తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, అలాగే తెల్లవారు జామున 2 నుంచి 5 గంటల వరకు మాత్రమే త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు రామక్రిష్టాపురం గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.



అర్జున్‌రెడ్డిని సత్కరిస్తున్న బోయపేట కాలనీవాసులు



ప్రచారంలో పాల్గొన్న ముస్లిం నాయకులు



గోర్లగుట్టలో ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి

సీఎం జగన్ పాలనలో పేదలందరికీ న్యాయం

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా పేదలందరికీ న్యాయం జరిగిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని బోయపేట, గొల్లపేట, ఎరుకలి పేట కాలనీలలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, నాయకులు ఆకుల రమణ, గూని నాగరాజు, హరిప్రసాద్, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, మంగలి మద్దయ్య ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బోయపేట కాలనీ ప్రజలు అర్జున్‌రెడ్డిని ఘనంగా సన్మానిచారు.

- బేతంచెర్ల పట్టణంలోని కోటపేటతోపాటు ఆర్ఎస్ రంగాపురంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు మూర్తుజావలీ, ఖాజా హుసేన్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.
- బేతంచెర్ల: మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామంలో మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, సర్పంచ్ మాదక్క, ఉసర్పంచ్ సుధాకరప్ప, గ్రామ నాయకులు చలపతిరెడ్డి, వెంకిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోసింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు, లక్ష్మిరెడ్డి , బుగ్గన మహేశ్వర్‌రెడ్డి, బలరామిరెడ్డి,మద్దయ్య, భద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

డోన్ : ప్రజా సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. స్థానిక పాతబస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్లలో కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, బుర్రు రమాదేవిల ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు బుర్రు శ్రీధర్, బండల ఈశ్వ రయ్య, డీలర్ క్రిష్ణ, పెయింటర్ వెంకటేష్, రామ్మోహన్, మేడారఘు, ఫారెస్ట్‌మౌళాలి పాల్గొన్నారు.

30, 31వ వార్డులో మహిళా కౌన్సిలర్లు...

పట్టణంలోని 30, 31వ వార్డులో కౌన్సిలర్లు పాలుట్ల మీనాక్షి, మేకల విమల, ఆర్ట్ రమణ ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లు బోయ సుమలత సురేష్, కురుకుందు పద్మావతి, ఇంతియాజ్ కాలేషా, సువర్ణ, సుకన్య, మౌళాబీ, గౌసియాబీ, శివలక్ష్మి, బోయ కళావతి తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్క ఓటరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. పట్టణంలోని 10, 11వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ దినేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- **ప్యాపిలి:** సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం వైఎస్సార్‌సీతోనే సాధ్యమని జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ మద్దయ్య అన్నారు. మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో బుధవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న రాజేష్



ప్రచారం నిర్వహిస్తున్న పాల్గొన్న మహిళా కౌన్సిలర్లు



అభివాదం చేస్తున్న కౌన్సిలర్ దినేష్‌గౌడ్



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం

బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటలకు ఖాజీవాడ మసీద్ నుంచి ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. ఖాజీవాడతోపాటు బోయపేట కాలనీలో ఎమ్మె ల్యే పర్యటిస్తారన్నారు. వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు సంజామల రోడ్‌షో

సంజామల: మండలంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పేరుసోముల, రామిరెడ్డిపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటిస్తారని, వైఎస్సార్‌సీపీ నాయకులకు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కొలిమిగుండ్ల మండలంలో....

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల గ్రామాల్లో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి తంగమణి

డోన్ టౌన్ : ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని చట్టం ఎదుట అందరు సమానులే అని సీనియర్ సివిల్ జడ్జి,మండల లీగల్ సర్వీసు కమిటీ చైర్మన్ తంగమణి అన్నారు. కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని సీఐటీయూ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి కార్మిక చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్మిక చట్టం ప్రకారం కార్మికునికి చేకూరే లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో డోన్ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి శివరామ్, నాయకులు నాగన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.